GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 27-2-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## మామడలో భారీ అగ్నిప్రమాదం..కాలి బూడిదైన జీవితకాలపు సంపాదన..!

**ఫ్రిడ్జ్ పేలి ఇంటికి నిప్పంటుకున్న వైనం.. ప్రాణనష్టం తప్పినా తీవ్ర ఆస్తి నష్టం**

**కులమతాలకు అతీతంగా స్థానికుల సాహసం.. ఆపద్బాంధవులుగా మారిన వైనం**

**నిర్మల్,ఫిబ్రవరి 26 (క్రైమ్ మిర్రర్ ):** నిర్మల్ మండల కేంద్రంలో గురువారం ఊహించని విషాదం చోటుచేసుకుంది. స్థానిక గ్రామానికి చెందిన రేణి రవీందర్ ఇంట్లో ఫ్రిడ్జ్ ఒక్కసారిగా పేలడంతో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఇంట్లో నుంచి దట్టమైన పొగలు రావడం గమనించిన స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటన జరిగిన సమయంలో అదృష్టవశాత్తు ఇంట్లో ఎవరూ లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు, దీనివల్ల పెను ప్రాణనష్టం తప్పింది. కానీ, ఈ ప్రమాదంలో రవీందర్ కుటుంబం కోలుకోలేని విధంగా నష్టపోయింది. సొంతంగా కొత్త ఇల్లు





# ధాన్యం అక్రమార్కుల్లో వణుకు

- ధాన్యం కుంభకోణంలో కదులుతున్న డొంక కీలక నిందితుడు మహేందర్, అతడి భార్య అరెస్టు
- నానబెయిలబుల్ కేసుతో ఇతర నిందితుల్లో కలవరం
- మహేందర్ నేతృత్వంలో రూ.42.80కోట్ల ధాన్యం మాయమైనట్లు గుర్తింపు

కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్)లో అక్రమా లకు పాల్పడ్డ వారిపై ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సారించింది. సివిల్ సప్లయిస్ సంస్థ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు రెండు రోజుల్లో కీలక పాత్రధారి మహేందర్, అతడి భార్య పద్మను అరెస్ట్ చేశారు. నల్ల గొండ జిల్లాలోని ఏడుమిల్లుల్లో సుమారు రూ.190కోట్ల విలువైన 7,40,000 క్వింటాళ్ల ధాన్యాన్ని మిల్లర్లు కాజేసినట్లు సివిల్ సప్లయిస్ సంస్థ తమ విచారణలో నిర్ధారించుకుంది. ఈ ఉదంతంపై పోలీసు లకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు శరవేగంగా కేసును తేల్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. అయితే ఆర్ఆర్ యాక్ట్ ప్రయోగిస్తారా? లేదా అన్నది తేలాల్సి ఉంది.

8లో



## గుడి నిర్మాణానికి బోరు వేయించిన కంచి బిందు రాములు

క్రైమ్ మిర్రర్ వలిగొండ:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో నూతనంగా నిర్మింపదలచిన శ్రీ సీతారామచంద్రస్వామి నూతన గుడి నిర్మాణానికి తన వంతు సహాయంగా గ్రామ నాయకులు కంచి బిందు- రాములు బోరును వేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి బోరు నుండి నీరు పుష్కలంగా రావడంతో ఆ సీతారామచంద్రస్వామి కరుణాకటాక్షాలతో ప్రజలను ఎల్లప్పుడూ సుభిక్షంగా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రవీణ్ రెడ్డి బుగ్గ మనోజ్,ఈదుల నరేష్,బుగ్గ శ్రీనివాస్,రామలింగం బుగ్గ నాగేందర్ పచ్చిమట్ల ముఖేష్ బుగ్గ శివ,వడ్లకొండ శివకుమార్ మేకల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం అక్రమార్కుల్లో వణుకు

సీఎంఆర్ కింద ప్రభుత్వం కేటాయించిన రూ.190కోట్ల ధాన్యాన్ని కాజేసిన వ్యవహారంలో నిందితుల అరెస్టుల పర్వం మొదలైంది. 2022-23 యాసంగి సీజనకు సంబంధించి నల్లగొండ జిల్లాలోని మిల్లులకు కేటాయించిన ధాన్యంలో ఏడుమిల్లులకు సంబంధించి రూ.190 కోట్ల విలువైన 7,40,000 క్వింటాళ్ల ధాన్యాన్ని మిల్లర్లు కాజేసినట్లు సివిల్ సప్లయిస్ విజిలెన్స విభాగం నిగ్గుతేల్చింది. ఈ నేపథ్యంలో మిల్లర్లపై సివిల్ సప్లయిస్ సంస్థ కేసులు పెట్టింది. ఎస్పీ శరతచంద్రపవార్ నేతృత్వంలో విచారణ చేపట్టిన పోలీసులు రెండురోజుల్లోనే మూడు మిల్లులలో రూ.42.80 కోట్ల విలువైన ధాన్యం కాజేసిన వ్యవహారంలో ప్రధాన నిందితుడు కందుకూరి మహేందర్‌తో పాటు అతడి భార్యని బుధవారం అరెస్టుచేశారు. ఈ అక్రమంలో అతడితో భాగస్వామ్యమైన మరో అయిదుగురు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. మిగిలిన నాలుగు మిల్లుల్లో సుమారు రూ.148 కోట్ల ధాన్యం కాజేసిన నిందితులను గుర్తించిన పోలీసులు వారిని అరెస్టు చేసేందుకు డీఎస్పీ శివరాంరెడ్డి నేతృత్వంలో పోలీసబృందాలను రంగంలోకి దింపినట్లు తెలిపారు. ప్రభుత్వ ధాన్యంలో భారీగా అక్రమాలు జరగడంతో ఎస్పీ శరతచంద్రపవార్ కేసుని సీరియ్‌సగా తీసుకొని విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా రాజకీయ ఒత్తిళ్లకు సైతం లొంగే పరిస్థితి కనిపించకపోవడంతో మిగిలిన నిందితుల్లో కలవరం మొదలయినట్లు పేర్కొంటున్నారు.

**కీలక నిందితుడిపై నానబెయిలబుల్ కేసు నమోదు**

సీఎంఆర్ అక్రమాల్లో కీలకపాత్రధారి మహేందర్‌పై నాన బెయిలబుల్ కేసు, అతడి భార్యపైనా కేసు నమోదుచేయడంతో వ్యాపారవర్గాల్లో కలవరంమొదలైంది. కందుకూరి మహేందర్, కందుకూరి పద్మ, మాశెట్టి రాధాకృష్ణ, మేడం కృష్ణమూర్తి, ఇడుకుళ్ల దామోదర్, కందుకూరి రవికుమార్, బూరుగు బాలకృష్ణతో కలిసినల్లగొండ పట్టణంలోని సుమాంజలి రైస్‌మిల్, చిట్యాలలోని వరలక్ష్మి పార్‌బాయిల్డ్ రైస్‌మిల్, మునుగోడులోని మనోహర అగ్రోఫుడ్ ప్రొడక్ట్స్ రైస్‌మిల్లులను నిర్వహిస్తూ ఈ దందాకు తెరదీసినట్లు పోలీసులు పేర్కొన్నారు. 2022-23 యాసంగి సీజనలో సీఎంఆర్ ఒప్పందం మేరకు కేటాయించిన ధాన్యంలో సుమారు రూ.42.80 కోట్ల విలువైన 13,170.061 మెట్రిక్‌టన్నుల బియ్యాన్ని నిర్ణీత గడువులోగా సివిల్‌సప్లయిస్ సంస్థకు ఇవ్వాల్సి ఉండగా అక్రమంగా విక్రయించుకున్నారని ఆ సంస్థ విజిలెన్స కమిటీ ఇటీవలి తనిఖీల్లో నిర్ధారించింది. ఈ నివేదిక ఆధారంగానే సివిల్ సప్లయిస్ అధికారులు కేసులు పెట్టారు. ప్రధాన నిందితుడు మహేందర్‌పై నానబెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమో దు చేయగా, ఇతర నిందితులపై నిత్యావసరాల చట్టం-1955లోని సెక్షన (7)తో పాటు, బీఎనఎస చట్టంలోని 316/2, 316/5, 318/4, 318/3 సెక్షన్ల కింద కేసులు నమోదుచేశారు.

# నేత్రాలయ ఐ హాస్పిటల్ సహకారంతో అరైవ్, అలైవ్ రోడ్డు సేఫ్టీ ప్రచారం నిర్వహించాం

**వనస్థలిపురం ఇన్స్పెక్టర్ తోట మహేష్ గౌడ్**

**ఎల్బీనగర్ ఫిబ్రవరి 26, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మల్కాజిగిరి కమీషనర్ సూచనల మేరకు, గురువారం ఉదయం, ఆటోనగర్‌లోని టీజీఐఐసీ కార్యాలయంలో డ్రైవర్లకు నేత్రాలయ ఐ హాస్పిటల్ సహకారంతో ట్రాఫిక్ వింగ్‌తో కలిసి అరైవ్, అలైవ్ రోడ్డు సేఫ్టీ ప్రచారంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించాము అని వనస్థలిపురం ఇన్స్పెక్టర్ తోట మహేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీ నగర్ జోన్ డీ.సీ.పీ అనురాధ, ట్రాఫిక్ డీ.సీ.పీ శ్రీనివాస్, డీ.సీ.పీ మనోహర్, వనస్థలిపురం ఏ.సీ.పీ కాసిరెడ్డి, నవీన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రాజేష్ , ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు ఘట్టుమల్లు, శ్రీనివాస్ రెడ్డి, వనస్థలిపురం లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ అండ్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ లు, ఏ.ఎస్.ఐలు మరియు పీ.సి లు సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా ఈ సమావేశంలో హైదరాబాద్ లారీ



అసోసియేషన్ డ్రైవర్లు, నవత ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు, వరుణ్ మోటార్ డ్రైవర్లు, మెకానిక్ అసోసియేషన్ డ్రైవర్లు మొదలైన దాదాపు 120 మంది సభ్యులు పాల్గొన్నారు అని మహేష్ గౌడ్ అన్నారు. ట్రాఫిక్ నియమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్, లేన్ డిసిప్లైన్, డ్రంక్ అండ్ డ్రైవ్, అనధికార పార్కింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్,సీట్‌బెల్ట్ అవసరం మొదలైన వాటి గురించి అధికారులు వివరించారు. అనంతరం నేత్రాలయ వైద్యులు మరియు వారి సిబ్బంది డ్రైవర్లకు కంటి పరీక్ష నిర్వహించారు.

# మామడలో భారీ అగ్నిప్రమాదం..కాలి బూడిదైన జీవితకాలపు సంపాదన..!

నిర్మించుకుందామని ఎన్నో ఏళ్లుగా రేయింబవళ్లు కష్టపడి కూడబెట్టుకున్న సుమారు ఐదు లక్షల రూపాయల నగదు అగ్నికి ఆహుతైంది. వాటితో పాటు కుటుంబానికి చెందిన రెండు తులాలకు పైగా బంగారు ఆభరణాలు, పలు కీలకమైన ఆస్తి పత్రాలు, ఇతర ధ్రువపత్రాలు, ఇంటి సామాగ్రి పూర్తిగా మంటల్లో కాలి బూడిదయ్యాయి. మరోవైపు ఆపద సమయంలో స్థానికులు చూపిన చొరవ అందరికీ ఆదర్శంగా నిలిచింది. మంటలు అంటుకున్న వెంటనే చుట్టుపక్కల వారు అప్రమత్తమయ్యారు. కులమతాల తేడాలను పక్కనపెట్టి స్థానికులంతా ఒక్కటై మంటలను ఆర్పేందుకు శ్రమించారు. తమ పక్క ఇళ్లలోని నీటి పైపుల ద్వారా మంటలపై నీళ్లు చల్లి, అవి చుట్టుపక్కల ఇళ్లకు మరింతగా వ్యాపించకుండా సాహసోపేతంగా అదుపు చేశారు. స్థానికులు చూపిన ఈ సమయస్ఫూర్తి, గొప్ప మానవత్వం వల్ల మరింత ఆస్తి నష్టం తప్పింది. అయితే, తమ కళ్లెదుటే జీవితకాలపు సంపాదన అంతా కాలిపోవడంతో రవీందర్ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తీరు అక్కడున్న వారిని తీవ్రంగా కలచివేసింది. కట్టుబట్టలతో మిగిలిన ఆ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బుద్దారం గ్రామంలో పర్వతు కనకయ్య ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కల సాకారం చేస్తోందని వారు పేర్కొంటు లబ్ధిదారుడికి కోత్త పట్టు పట్టు వస్త్రాలు అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం లబ్ధిదారుడి ఇంట్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యంతో భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు ఆరెకట్ల గురవయ్య సర్పంచ్ మేళ్లచెరువు సత్యనారాయణ ఉప సర్పంచ్ నంద్యాల సతీష్ కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా చిన్న నాయక్ నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు షేక్ లాలు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు 'కళ్యాణ' కానుక



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం అందిస్తున్న 'కళ్యాణ లక్ష్మి' పథకం కొండంత అండగా నిలుస్తోందని నేలకొండపల్లి తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రాజారాంపేట గ్రామానికి చెందిన బండ్ల యామినికి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కును ఆమె తల్లి బండ్ల తిరుపతమ్మకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి అందజేశారు.

**భరోసా కల్పిస్తున్నాం**

ఈ సందర్భంగా రాజారాంపేట సర్పంచ్ రాయపూడి రామారావు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆర్థిక సాయాన్ని అందిస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సకాలంలో చెక్కు మంజూరు కావడం పట్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మధుసూదన్, రమాదేవి, కాంగ్రెస్ నాయకులు చిట్టూరి అచ్చయ్య, బండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి భగత్‌సింగ్‌నగర్ సమీపంలో విషాదం**

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 25:** పట్టణ సమీపంలో బుధవారం రాత్రి చోటుచేసుకున్న భీకర రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయారు. అతివేగంగా వచ్చిన మట్టి లోడుతో ఉన్న ట్రాక్టర్ బైక్‌ను ఢీకొనడంతో ఈ విషాదం జరిగింది.

**ఘటన వివరాలు**

మందమర్రికి చెందిన చంటి మల్లేశ్వరి బుధవారం రాత్రి తన ద్విచక్ర వాహనంపై రామకృష్ణాపూర్ వైపు వస్తుండగా, పట్టణంలోని దీప్షుప్తి రాఖిఅస్త్రప్త చుప్తుప్తి సమీపానికి చేరుకున్న సమయంలో ఎదురుగా అతివేగంగా వచ్చిన ట్రాక్టర్ ఆమె బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు మల్లేశ్వరి బైక్‌పై నుంచి రోడ్డుపై పడిపోవడంతో తీవ్ర రక్తస్రావమైంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయం చేసేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

**స్థానికుల ఆందోళన**

నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో మట్టి ట్రాక్టర్లు, భారీ వాహనాలు అతివేగంగా సంచరిస్తుండటం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యమే ఇలాంటి ఘటనలకు కారణమని వారు ఆరోపించారు. రహదారిపై ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**పోలీసులు దర్యాప్తు**

సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. ట్రాక్టర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు సమాచారం. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

# ఎస్ఎఫ్ఐ విస్తృత స్థాయి సమావేశమును విజయవంతం చేయాలి

**బిబిబిఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు**



మార్చి1న చౌటుప్పల్ పట్టణంలో జరిగే జిల్లా విస్తృత స్థాయి సమావేశంను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు అన్నారు.. బుధవారం చౌటుప్పల్ పట్టణంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు దాసరి ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు హాజరై మాట్లాడుతూ.. అధ్యాయనం,పోరాటం అనే ఆచారాత్మక నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం,సోషలిజం లక్ష్యాలతో 1970 సంవత్సరం నుండి నేటి వరకు విద్యారంగ సమస్యలపై రాజీలేనీ పోరాటం నిర్వహిస్తూ దేశంలోనే అగ్రగామీ విద్యార్థి సంఘంగా ఉందన్నారు. భారతదేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఉన్నత విద్యపై దాడి ప్రమాద స్థాయికి చేరుకుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రయత్నంలో భాగంగా రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. చౌటుప్పల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ నీటి మీద రాతలాగా మారిందన్నారు. జాతీయ, రాష్ట్ర రాజకీయాలు ప్రస్తుత విద్యారంగంపై సమగ్రంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు సన్నద్ధం చేసేందుకు జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు శ్రావణ్ రెడ్డి మండల కమిటీ సభ్యులు మల్లేష్ తేజేష్, నాని ,కార్తీక్ ,లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపల్ నూతన చైర్మన్ గా గురువారం పదవి బాధ్యతలు స్వీకరించిన తంగేళ్లపల్లి వాణి రవికుమార్ ను బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆమెను జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ శ్రేణులను ఏకతాటిపై నడిపి పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో క్రియాశీలక పాత్ర వహించినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## యాదాద్రి జిల్లా కలెక్టర్‌గా అనురాగ్ జయంతి

**చౌటుప్పల్. ఫిబ్రవరి 26. క్రైమ్ మిర్రర్:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా 2015 బ్యాచ్ కి చెందిన ఐఏఎస్ అధికారి అనురాగ్ జయంతి నియమితులయ్యారు. అంతకుముందు ఆయన జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌గా విధులు నిర్వర్తించారు. ఇప్పటివరకు యాదాద్రి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తించిన హన్మంతరావు దేవదాయ శాఖ డైరెక్టర్‌గా నియమితులయ్యారు.





## లైఫ్ ఇన్సూరెన్స్ భీమా చెక్కు అందజేత

**కుటుంబానికి ఆర్థిక రక్షణ జీవిత భీమా : బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్**

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మనిషి జీవితంలో ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. తమ తర్వాత తమ కుటుంబం రోడ్డున పడకూడదని భావించేవారు తప్పకుండ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాలని మహాదేవపూర్ మండలం సూరారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ జి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని అంబట్ పల్లి గ్రామానికి చెందిన సంబరాతి సారయ్య గత కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు, అయితే మరణించే ముందు సారయ్య తమ ఆర్థిక లావాదేవీల కోసం సూరారం గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో ఖాతా ఉపయోగించుకునేది ఇదే క్రమంలో ఇన్సూరెన్స్ అధికారి సలహాతో పది లక్ష రూపాయల జీవిత భీమా పాలసీ తీసుకొని కొంత మొత్తాన్ని పాలసీ ప్రీమియంగా చెల్లించారు. అనంతరం కొంతకాలానికి సారయ్య ఆకస్మికంగా మృతి చెందడంతో భీమా నిర్దిష్ట మొత్తం పది లక్షల రూపాయల చెక్ వారి కుటుంబ సభ్యులకు బ్రాంచ్ మేనేజర్ జి శ్రీనివాస్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ ఆఫీసర్ సందీప్, మరియూ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలిచ్చే గేదె మృతి లబోదిబోమంటున్నారైతన్న

**గుండు మాల్, ఫిబ్రవరి 26(క్రైమ్ మిర్రర్) :** గుండుమల్ మండల కేంద్రంలో బుధవారం రోజు సాయంత్రం పాలిచ్చే గేద దూడను రైతు ఉష కోళ్ల పెంటప్ప ముదిరాజ్ తన వ్యవసాయ పొలం దగ్గర గేదె దూడను కట్టేసి మేత వేసి ఇంటికి వచ్చాడు గురువారం రోజు ఉదయం 5 గంటలకు తిరిగి పొలం దగ్గరకు వెళ్లి చూడగా కట్టేసిన దగ్గరే చనిపోయి ఉన్న దూడను చూసి లబోదిబోఅన్న రైతన్న మూడు నెలల కిందట 80000 పెట్టి కొనుగోలు చేశానని ఆయన తెలియజేశారు. ప్రతిరోజు నాలుగు లీటర్ల పాలు ఇచ్చే గేదె ను చూసి తట్టుకోలేకపోతున్నారు. పాల మీదనే తన జీవన ఉపాధి ఉన్నందున ఇప్పుడు ఎలా బ్రతకాలని ఆయన లబోదిబోమంటున్నారు రాష్ట్ర ప్రభుత్వం తనకు సహాయం చేయాలని ఆయన అధికారులను కోరుతున్నారు.





## ఇల్లు లేని అర్హత గల పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం...

**-మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఇల్లు లేని పేద ప్రజలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ తెలిపారు. మున్సిపాలిటీలోని 12 వ వార్డులో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు గురువారం మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేష్, క్రాంతి, కార్తీక్ వార్డు ఆఫీసర్ శివ తదితరులు ఉన్నారు.

## ఎస్ఎస్ సిఎన్ జి ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

## పెట్రోల్ బంకుల జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి



**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో నేషనల్ హైవే కృష్ణా నది సమీపంలో పెట్రోల్, డీజిల్తో పాటు సిఎన్జి గ్యాస్ అందుబాటులోకి వచ్చింది. భారత్ పెట్రోలియం లో భాగంగా మెగా గ్యాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిఎన్జి ఫిల్లింగ్ స్టేషన్ను పెట్రోల్ బంక్ ల జిల్లా అధ్యక్షుడు.ఎస్ఎస్ ఎంట్రప్రజెస్ పెట్రోల్ బంక్ యజమాని చంద్రశేఖర్ రెడ్డి మెగా గ్యాస్ కంపెనీ మేనేజర్ వికాస్తో కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో సిఎన్జి వాహనాలు ఎక్కువగా ఉన్నాయని అందుకే నేషనల్ హైవే పైన దీని దీని ప్రారంభించామని సిఎన్జి గ్యాస్ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని ఆటోడ్రైవర్ల వాహన యజమానులకు సూచించారు. కార్యక్రమములో కంపెనీ అధికారులు వాహన యజమానులు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి సాగు నీరందించాలి

**-సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి.**

**-ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**



**చౌటుప్పల్,ఫిబ్రవరి 26, క్రైమ్ మిర్రర్:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్లో ఉన్న చర్లగూడెం రిజర్వాయర్ను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు, గురువారం చౌటుప్పల్ లో ఓ శుభకార్యానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి హాజరై ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన డిండి ప్రాజెక్టులో భాగంగా నిర్మించ తలపెట్టిన చర్లగూడెం రిజర్వాయర్ పూర్తయితే వేలాది ఎకరాల భూములు సస్యశ్యామలం అవుతాయని, రాచకొండ లో ఎత్తిపోతల ప్రాజెక్టు ఏర్పాటు ద్వారా నారాయణపురం, చౌటుప్పల్ మండలాల రైతులకు,అనేక గ్రామాలకు సాగునీరు అందించవచ్చని అన్నారు.భూగర్భ జలాలు పెరిగి దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు.ఫ్లోరిన్ పిడిత ప్రాంతాలైన మునుగోడు, దేవరకొండ నియోజకవర్గలకు సాగు, త్రాగు నీటిని కలగ మార్చవద్దని,ఎన్నో ఏళ్ళుగా ఈ ప్రాంత ప్రజలు ఉద్యమాలు నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. ప్రభుత్వాలు ఏదో నామమాత్రపు నిధులు కేటాయిస్తున్నారని,అలా కాకుండా వచ్చే బడ్జెట్ లో ప్రాజెక్టు పూర్తయ్యేందుకు సరిపడా నిధులని మంజూరు చేయాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి జిల్లా మంత్రులు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తయ్యేందుకు ప్రత్యేక చొరవ చూపాలని, ప్రాజెక్టు ల సాధన కోసం గతంలో సీపీఐ పెద్దఎత్తున పోరాటాలు నిర్వహించడం జరిగిందని, మళ్ళీ ప్రజా పోరాటాలకు కూడా వెనకాడబోమని ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సాగునీరందించే వరకు విడతల వారీగా పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, టి.ఎస్.పి ఎన్.ఎం రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్దె శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి,పగిల్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం,పోట్ట శంకరయ్య, రొండి నర్సింహా,టంగుటూరి రాములు,నర్సింహా, భాస్కర్, దాసరి మనోహర్,బోయ మంకులు తదితరులు ఉన్నారు.

## వెలుగుమట్ల నిర్వాసితులకు ఇండ్లు నిర్మించేంత వరకు ప్రభుత్వమే వసతి సౌకర్యాలు కల్పించాలి

- సిపిఐ, సిపిఐఎం, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ,మాస్ లైన్
- అఖిలపక్ష నాయకుల డిమాండ్
- అఖిలపక్ష నాయకులు కలెక్టర్ కు వినతి పత్రం



**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ బ్యూరో ) :** ఖమ్మం పట్టణంలో వెలుగుమట్ల ప్రాంతంలో పది సంవత్సరాల క్రితం పేద ప్రజలు బోధన భూమిలో ఇండ్ల నిర్మాణం చేసుకొని ఇక్కడ జీవిస్తున్నారు ఈ భూమి 31 ఎకరాల ఏడు గుంటలుగా ఉంది ఇందులో 600 కుటుంబాలకు పైగా ఇండ్ల నిర్మాణం చేసుకున్నారు 2 వేల మందికి పైగా జనాభా జీవిస్తున్నారు. ఈనెల 24 వ తారీకు తెల్లవారుజామున 2 వేల మంది పోలీసులతో వెలుగుమట్ల కాలనీలో ఆధునికమైన యంత్రాలతో పేద ప్రజలు నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేశారు. దీనిని వ్యతిరేకించిన ప్రజలను మహిళలను,రాజకీయ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి తప్పుడు కేసులు నమోదు చేశారు. ఇది తీవ్రమైన అన్యాయం ,చట్ట విరుద్ధం అని ఈరోజు ఖమ్మం జిల్లా కలెక్టర్ నీ కలిసి వినతి పత్రం ఇచ్చిన అఖిలపక్ష నాయకులు ద ఇండ్ల కూల్చివేతకు గురైన ప్రతి కుటుంబానికి ఎలాంటి షరతులు లేకుండా అదే స్థలంలో డబుల్ బెడ్ రూమ్ నిర్మించి ఇవ్వాలి .నిర్వాసితులైన కుటుంబానికి యుద్ధ ప్రాతిపదికన ప్రతికుటుంబానికి లక్ష రూపాయలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలి, ఉపాధి అవకాశాలు కల్పించాలి. నిర్వాసితులపై రాజకీయ నాయకుల పై అక్రమ పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలి.ఇల్లు నిర్మించేంత వరకు ప్రభుత్వమే వసతి సౌకర్యాలను కల్పించాలి, ఈ సంవత్సరం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ కు అఖిలపక్ష నాయకులు వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ,సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, మాస్ లైన్ జిల్లా నాయకత్వం దండి సురేష్, నరసింహారావు,పోతినేని సుదర్శన్, నున్న నాగేశ్వరరావు, అవునూరి మధు, గోకినపల్లి వెంకటేశ్వరరావు, సివై పుల్లయ్య, వై ప్రకాష్, వై విక్రం, ఝాన్సీ శిరోమణి, కాశీం, గొర్రెపాటి రమేష్, శ్రీనివాస్ రామయ్య, శ్రావణ్ ,చింతల రమేష్ , బషీర్,మస్తాన్ శ్రీకాంత్ ఉదయ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.జలందర్ రెడ్డి,రెడ్లరేపాక గ్రామ సర్పంచ్ దేశబోయిన బాలస్వామి,గ్రామపంచాయతీ కార్యదర్శి పబ్బు నవనీతతో కలిసి రెడ్లరేపాక గ్రామాన్నిసందర్శించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పథకం ఇందిరమ్మ ఇండ్లు కింద మంజూరైన రెండు ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.అదే పథకం కింద మంజూరైన ఇతర ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి పురోగతిపై ఆరా తీశారు.పనుల ప్రగతి మందగించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసి,కాంట్రాక్టర్లు నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని, లేకపోతే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లబ్ధిదారులు వడ్డీపై అప్పులు తీసుకొని ఆర్థిక ఇబ్బందుల్లో పడకూడదని సూచించి, ఎటువంటి సమస్యలు ఉన్నా సంబంధితఅధికారులకు తెలియజే యాలని కోరారు. సరుకుల నాణ్యత,పరిమాణాన్ని తనిఖీ చేశారు. గర్భిణీ స్త్రీలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి,అందుతున్న ఆహార నాణ్యత, వైద్య సేవల లభ్యత,వైద్య సిబ్బంది స్పందనపై వివరాలు తెలుసుకున్నారు.ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.దాసిరెడ్డిగూడెం గ్రామాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శితో కలిసి సందర్శించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సిబ్బంది హాజరు రిజిస్టర్,పన్ను వసూలు రికార్డులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించి, పెండింగ్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను ప్రాధాన్యంగా పూర్తి చేయాలనిఆదేశించారు.పెండింగ్ గృహాల విషయమై లబ్ధిదారులు, కాంట్రాక్టర్లతో సమన్వయం చేసి ప్రతి వారం నివేదిక సమర్పించాలని గ్రామపంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా వేముల విపుల్ జన్మదిన వేడుకలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీలో కనకదుర్గ సెంటర్ నందు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం కొడుకు వేముల విపుల్ జన్మదిన వేడుకలు చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్ మరియు వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు 07వ వార్డు కౌన్సిలర్ దేశపాక లత రాజేష్,కోనేటి కృష్ణ,కొసనం అశోక్, నూతి సైదులు,శిరబోయిన యాదయ్య,దాసరి నరసింహ,జయరపు శివ,జిట్ట చంద్ర క్రాంత్,జిట్ట సైదులు, ఆవురెండి సురేందర్ మరియు కాంగ్రెస్ నాయకులు, యువకులు ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..

## కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి..

**కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కొమ్మూరి నరేష్....**

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూములపై ప్రతిపక్షాలు చేస్తున్నది విష ప్రచారం..అక్కడ నిజంగా పేదలు ఉంటే ప్రభుత్వం వారికి న్యాయం చేస్తుందని ఆయన అన్నారు..తుమ్మల నాగేశ్వరరావు గారు రాజకీయ జీవితంలో ఎక్కడైనా భూమి కబ్జా చేశారా అని దీ=ూ నాయకుల ను ప్రశ్నించార.. ఇప్పుడు భూదాన్ భూములను ప్రభుత్వ పరంగా వినియోగిస్తుంది తప్ప ఏ ప్రయివేటు కంపెనీలకో ఒప్ప చెప్పడానికి కాదన్నారు..గత దీ=ూ ప్రభుత్వం లో భూదాన్ భూముల ఆక్రమణ దారులను కాళీ చేయించడానికి ప్రయత్నం జరిగిందని..కోర్టు రెవెన్యూ అధికారులకు కాళీ చేయించే హక్కు లేదని తీర్పు ఇచ్చిందని ఆయన చెప్పారు.ఇప్పుడు సీసీఎల్ఏ వారు కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఖాళీ చేయించారని ఆయన తెలిపారు..గతంలో అక్కడ నిర్మాణం చేసుకున్న ఓ పది మంది కోర్ట్ కు వెళ్ళినప్పుడు వారికి స్టే ఇచ్చిందని మిగతా వారికి ఇవ్వలేదని ఆయన అన్నారు.. కొంతమంది వ్యక్తులు దళారీలుగా మారి డబ్బులు తీసుకుని గుడిసెలు వేయించారని ఆయన మండిపడ్డారు..కోర్టు స్టే ఇచ్చిన 10 ఇళ్లను వదిలేసి మిగతా అక్రమనదారులను కాళీ చేయించడం జరిగిందని ఆయన చెప్పారు..భూదాన్ భూమి పంచాయతీ ఇప్పటిది కాదని గత దీ=ూ ప్రభుత్వం నుంచి ఉందన్నారు.గత ప్రభుత్వం లో ఉన్న మంత్రి కూడా కాళీ చేయించే ప్రయత్నం చేసింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు..దీ=ూ నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు..మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీద దీ=ూ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వాటిని పట్టించుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు..గత బి యర స్ ప్రభుత్వం లో జరిగిన ప్రక్రియనే ఇప్పుడు జరుగుతుందన్నారు..ఖమ్మం నియోజకవర్గనికి సంబంధించిన వారు అక్కడ 40 మంది కూడా లేరన్నారు..నిజమైన పేదలను గుర్తించి వారికి తప్పకుండా న్యాయం చేస్తామని ఆయన తెలిపారు..భూదాన్ భూములకు వ్యవహారానికి సంబంధించి కేటీర్ వస్తున్నారని బియ ర స్ నాయకులు చెప్తున్నారని వారి మాటలు విని కేటీర్ వస్తే అబాసుపాలు అవుతారు.

# బాజా సే ఇండియా 2026 ప్రారంభం

- నర్సాపూర్‌లో జాతీయ స్థాయి పోటీలు
- బీవీఆర్ఐటీలో మొదటి రోజు ఈవెంట్లు
- జెండా ఊపి పోటీల ప్రారంభం
- విద్యార్థులకు ఎస్పీ ప్రోత్సాహం
- స్టాటిక్, డైనమిక్ విభాగాల్లో పరీక్షలు
- సాంకేతిక నైపుణ్యాల ప్రదర్శన
- కొత్త ఇంజిన్‌తో పోటీలు
- తెలంగాణ నుంచి పది జట్లు
- వెయ్యి పాయింట్ల ప్రాతిపదికన ర్యాంకులు
- ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేక సమావేశం



**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 26:** నర్సాపూర్‌లోని బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మెకానికల్ బాజా సే ఇండియా2026 పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పోటీల మొదటి రోజు స్టాటిక్ మరియు డైనమిక్ విభాగాల్లో బగ్గీల సాంకేతిక అంశాలపై విస్తృత స్థాయి పరిశీలనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ డి.వి. శ్రీనివాసరావు, అదనపు పోలీస్ సూపరింటెండెంట్ ఎస్. మహేందర్ హాజరయ్యారు. ఎస్పీ శ్రీనివాసరావు బ్రేక్ పరీక్ష, సాంకేతిక పరిశీలన కార్యక్రమాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ప్రాయోగిక పోటీలు ఇంజనీరింగ్ విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తాయని తెలిపారు. మెదక్ జిల్లాలో జాతీయ స్థాయి పోటీలు నిర్వహించటం అభినందనీయమని పేర్కొంటూ, విద్యార్థుల అభివృద్ధి కోసం ఈ స్థాయి కార్యక్రమాలు నిర్వహిస్తున్న యాజమాన్యాన్ని ప్రశంసించారు. మొదటి రోజు సాంకేతిక పరిశీలన, బ్రేక్ పరీక్ష, రూపకల్పన, కంప్యూటర్ ఆధారిత ఇంజనీరింగ్, ద్రోణాచార్య, ధృవీకరణ వంటి స్టాటిక్ విభాగాలు, అలాగే వేగ పరీక్ష, బరువు లాగుడు వంటి డైనమిక్ విభాగాలు విజయవంతంగా నిర్వహించారు. ఈ పోటీల ద్వారా విద్యార్థుల వాహన రూపకల్పన సామర్థ్యం, సాంకేతిక నైపుణ్యాలు, ప్రాయోగిక ప్రతిభను పరీక్షిస్తున్నారు. ఈ సీజన్‌లో నూతనంగా హోండా జీఎక్స్ 430 ఇంజిన్‌ను ప్రవేశపెట్టారు. అధిక పనితీరు, మెరుగైన టార్క్‌తో వాహనాల సామర్థ్యాన్ని పెంచే విధంగా ఇది ఉపయోగపడనుంది. “టార్క్ నుంచి విజయం వరకు” అనే భావనతో ఈ ఏడాది పోటీలు కొనసాగుతున్నాయి. ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుంచి పది జట్లు పాల్గొంటున్నాయి. వీరిలో ఉత్తమంగా నిలిచే జట్టుకు తెలంగాణ గౌరవ పురస్కారం అందజేయనున్నారు. మొత్తం వెయ్యి పాయింట్ల ప్రాతిపదికన స్టాటిక్, డైనమిక్ విభాగాల ఫలితాల ఆధారంగా తుది ర్యాంకులు నిర్ణయించనున్నారు. మార్చి రెండు, మూడు తేదీల్లో ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రంలో శ్రీ బాల్‌రాజ్ సుబ్రమణ్యం, బాజా సే ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్, డాక్టర్ కె .సి ఓరా, అడ్వైసర్, బాజా సే ఇండియా, శ్రీ లలితా పాత్ర, ప్రణవ్, జోయెల్ థామోస్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దుబే, ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, బాజా స్టీరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానం

- **జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కజ్జం ఉమాపతి**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి నాగర్ కర్నూల్):** నాగర్ కర్నూల్ జిల్లాలో 2026-27 విద్యా సంవత్సరానికి “బెస్ట్ అవైలబుల్ స్కూల్స్” ఎంపిక కోసం అర్హత కలిగిన ప్రైవేట్ పాఠశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కజ్జం ఉమాపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఎంపిక ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొంది కనీసం 6 సంవత్సరాలు పూర్తిచేసుకున్న ప్రైవేట్ పాఠశాలలు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

**కావాల్సిన అర్హతలు...**

దరఖాస్తు చేసుకునే పాఠశాలలు స్టేట్ లేదా సెంట్రల్ బోర్డు గుర్తింపు పొందివుండాలి. గత 5 సంవత్సరాలలో 7వ మరియు 10వ తరగతుల్లో కనీసం 90 శాతం ఉత్తీర్ణత శాతం నమోదు చేసి ఉండాలి. అలాగే 50 శాతం కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు. పాఠశాలలలో విశాలమైన తరగతి గదులు, క్రీడా ప్రాంగణం, విద్యార్థులకు తగిన సౌకర్యాలు, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, అనుభవజ్ఞులైన అర్హత కలిగిన బోధనా సిబ్బంది, 50 శాతం కంటే ఎక్కువ సాధారణ సిబ్బంది ఉండాలని నిబంధనలు ఉన్నాయి. ఆసక్తి.. అర్హత కలిగిన ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు తమ సంబంధిత ధృవపత్రాలతో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయం, ఎస్-1, కలెక్టరేట్ సముదాయం, రెండవ అంతస్తు, నాగర్ కర్నూల్ లో మార్చి 25లోగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక జిల్లా కలెక్టర్/చైర్మన్ అధ్యక్షతన జిల్లా ఎంపిక కమిటీ ద్వారా నిర్వహించబడుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఉమాపతి వెల్లడించారు.





# ఘనంగా తిరుమలనాద స్వామి కళ్యాణం

**పట్టు వస్త్రాలను సమర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో శ్రీశ్రీశ్రీ భూ సమేత తిరుమలనాద స్వామి కళ్యాణం నికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై పట్టు వస్త్రాలను సమర్పించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ స్వామివారి దీవెనలు ఎల్లవేళలా అందరిపై ఉండాలని ఆయురారోగ్యాలకు ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ ఉరుసు రాజు సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటశీ వెంకటేశం చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీత వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు మార్కెట్ చైర్మన్ నర్ర వినోదమోహన్ రెడ్డి సుంకనపల్లి సర్పంచి ఆవుల సునీత చిన్నకాపురి సర్పంచ్ ఆవుల సుందర్ ఆరెగూడెం సర్పంచ్ శ్యామ్ కమిటీ డైరెక్టర్లు ఏర్పుల యాదమ్మ నరసింహ చలమల మసూద్ రెడ్డి జిల్లా నరసింహ ఉప సర్పంచ్ ఓర్సు సైదులు వార్డు సభ్యులు కురు యాదయ్య అరగంటి పూజా నరేష్ సాగర్ల నవ్య శ్రీ నాగరాజు మర్రి హరీష్ రెడ్డి తెలుసూరి నరసింహ జిల్లా ప్రశాంత్ మొదలగు నాయకులు పాల్గొన్నారు

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సర్పంచ్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(వెల్దండ):** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని వెల్దండ మండలం బొల్లంపల్లి సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ అన్నారు. గురువారం బొల్లంపల్లి ప్రాథమిక పాఠశాల, చల్లపల్లి, ఈదమ్మ బండ తండా ప్రాథమిక పాఠశాలలను ఉప సర్పంచ్ రామకృష్ణ, కార్యదర్శి అన్నపూర్ణ లతో కలసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అత్యున్నత స్థాయి, నాణ్యమైన విద్యను అందించాలన్నారు. అనంతరం పాఠశాలల పరిసరాలను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాలు సోకుతాయని, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్కావెంజర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, నాయకులు ఆలంపల్లి కృష్ణ, ముత్య నాయక్, మధ్యాహ్నం భోజనం నిర్వాహకులు రాజమణి, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి రక్షించుకుందాం, వైజ్ఞానిక దృక్పథం పెంపొందిద్దాం, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**ప్రజాకవి జయరాజు, విజ్ఞాన దర్శిని వ్యవస్థాప అధ్యక్షులు రమేష్ పిలుపు**



**భువనగిరి, ఫిబ్రవరి 26(క్రైమ్ మిర్రర్):** వైజ్ఞానిక దృక్పథంతోనే మానవ ప్రగతి సాధ్యమని ప్రముఖ ప్రజాకవి డాక్టర్ జయరాజు, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ తెలియజేసినారు. గురువారం ప్రకృతి రక్షించుకుందాం మనే నినాదంతో విజ్ఞాన దర్శిని, నెహ్రూ సెంటర్, నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రకృతి విజ్ఞాన యాత్ర భువనగిరి జిల్లా కేంద్రానికి రాగానే వివిధ ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, అభ్యుదయ వాదులు, రచయితలు, అంబేద్కర్ వాదులు, ప్రకృతి ప్రేమికులు స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర వారి యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభ కార్యక్రమాన్ని ఉద్దేశించి జయరాజు, రమేష్ మాట్లాడుతూ సమాజ మనుగడలో ప్రకృతి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రోజురోజుకు ప్రకృతి మొత్తం కూడా ధ్వంసమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మానవుని యొక్క అభివృద్ధిలో కీలకపాత్ర సైన్స్ పోషిస్తుందని తెలియజేశారు. యువతి యువకులు శాస్త్రీయ పరమైన దృక్పథాన్ని అలవర్చుకోవాలని కోరారు. ప్రకృతిని కాపాడుకొని వైజ్ఞానిక దృక్పథం పెంపొందించు కోవాలని పిలుపునిచ్చారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి మానవునికి స్వేచ్ఛగా జీవించే హక్కు, భూమి, పకృతి , సంపద కుందే హక్కును రాజ్యాంగాన్ని కల్పించిందని అన్నారు. ఈరోజు పాలకులు ప్రజలను మభ్య పెట్టడానికి పెట్టడానికి మూఢత్వాలను ముందుకు తెస్తున్నారని అన్నారు. వీటికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముక్కెర్ల యాదయ్య అధ్యక్షత వహించగా వివిధ ప్రజా సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య, బర్రె సుదర్శన్, సామ మల్లారెడ్డి, శ్రీనివాస చారి, జిట్ట భాస్కర్ రెడ్డి, కొడారి వెంకటేష్, భాస్కర్ నాయక్, రాజేష్ నాయక్, కొండమడుగు నరసింహ, మాటూరు బాలరాజు, దాసరి పాండు, మాయ కృష్ణ, లావుడియా రాజు, బొల్లు యాదగిరి, గడ్డం వెంకటేష్, ఈర్ల పల్లి ముత్యాలు, వనం ఉపేందర్, గంధమల్ల మాతయ్య, సిహెచ్. లక్ష్మి, కొండమడుగు నాగమణి, రాహుల్, బాలయ్య, మల్లేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల దెబ్బకు వంగిన స్తంభాలు ప్రమాదం తప్పించిన చర్యలు

**గంగారం గ్రామంలో విద్యుత్ సమస్యలపై స్పందన....**

**విజ్ఞప్తి మేరకు రంగంలోకి దిగిన విద్యుత్ శాఖ.....**



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** వర్షాల ప్రభావంతో గంగారం గ్రామంలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు వంగిపోవడం, తీగలు దిగువకు వేలాడుతూ ప్రమాద సూచనగా మారడం గ్రామస్తుల్లో ఆందోళన కలిగించింది. గాలి, వాన పెరిగితే ఎప్పుడైనా అపాయం సంభవించే పరిస్థితి నెలకొంది. గ్రామ సమస్యను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ సిబ్బంది గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. వంగిన స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను ప్రతిష్ఠించారు. దెబ్బతిన్న విద్యుత్ తీగలను మార్చి భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా పనులు పూర్తి చేశారు. సహాయ ఇంజినీరు హుస్సేన్ ఆధ్వర్యంలో లైన్మెన్ రాజు, సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని సహకరించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొంతి శేఖర్ ముదిరాజ్ పనులను పరిశీలించారు.ఏవిద్యుత్ ప్రమాదాలకు దారి తీసే పరిస్థితులు తొలగించడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఇలాంటి సమస్యలు మళ్లీ తలెత్తకుండా క్రమం తప్పని తనిఖీలు నిర్వహించాల్సిన బాధ్యత విద్యుత్ శాఖపై ఉంది.

# అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** స్థానిక సమస్యల పరిష్కారం కోసం బడంగ్పేట్ సర్కిల్ కార్యాలయానికి వచ్చిన కాలనీ వాసులను బడంగ్‌పేట్ సర్కిల్ అధికారి నిర్లక్ష్యంగా, అవమానకరంగా వ్యవహరించడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బడంగ్‌పేట్ బీజేపీ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పలు కాలనీల ప్రజలు గురువారం సర్కిల్ కార్యాలయంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శ్రీధర్ రెడ్డిని కలిసి డ్రైనేజ్, రోడ్లు, స్ట్రీట్‌లైట్లు తదితర సమస్యలను వివరించగా మేము పనిచేయం ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు కాలనీ వాసులు ఆరోపణపై అధికారుల ఈ బాధ్యతారాహిత్య వైఖరిపై నిరసన వ్యక్తం చేస్తూ బీజేపీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కమిషనర్ సరస్వతికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయగా స్పందించిన డిప్యూటీ కమిషనర్ సరస్వతి



నిరసన స్థలానికి చేరుకుని కాలనీ వాసులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకొని కాలనీల్లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో కాలనీ వాసులు తమ నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అనిత ప్రభాకర్, జగన్, సైదులు, సందీప్, ఆంజనేయులు, సురేందర్ రెడ్డి, మురళీకృష్ణ,రాహుల్, తీగల మహేందర్ రెడ్డి, రమణ గుప్తా, బాపనయ్య, కిరణ్ రాజ్, క్యారాగారి అరవింద్, ప్రవీణ్ గౌడ్, మహేందర్ యాదవ్, శ్రీనివాస్ గుప్తా, పలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# 8 మంది నిందితులపై హత్యా కేసు పెట్టాలని ప్రజాసంఘాల డిమాండ్

**తుకారాం రెడ్డిని సర్పంచ్ పదవి నుంచి తొలగించాలి**

**బాధితులకు కోటి రూపాయలు, ఇల్లు, ఉద్యోగం కల్పించాలి**



**హైదరాబాద్, ఫిబ్రవరి 26(క్రైమ్ మిర్రర్):** రవీంద్రభారతిలో బహుజన ప్రజా శక్తి కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు కొంకటి లక్ష్మణ్ , తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్ , బహుజన ప్రజా శక్తి చాంద్రాయణ గుట్ట ఇంచార్జి పైస నర్సింగరావు, హైదరాబాద్ జిల్లా ఇంచార్జి ఎరుపుల విష్ణు కుమార్ హాజరయ్యారు. బహుజన ప్రజా శక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు రోడ్లపైకి వచ్చి నల్ల జెండాలతో ధర్నాలు, నిరసనలు, కొవ్వొత్తుల ర్యాలీలు,చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి సిద్ధంకై ప్రజాసంఘాలు ఐక్యమై ఉద్యమానికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని వారన్నారు. దోషులపై అత్యా కేసు పెట్టాలని కేసుని తప్పుదారి పట్టిస్తున్న పోలీసులు డిఎస్పి, సిఐ,ఎస్ఐ, ని తొలగించాలని ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలి. బాధిత కుటుంబానికి కోటి రూపాయలు ఆర్థిక సహకారం ఒక ఇల్లు, ఉద్యోగం కల్పించాలి. విలేకరుల సమావేశంలో వారన్నారు.

# మీర్పేట్ లో కొండ విశ్వేశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** చేవెళ్ల నియోజకవర్గం పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్, టీం కె.వి.ఆర్ అధ్యక్షులు బేకుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. జిల్లెలగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, మరియు సిర్ల హిల్స్ గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులను పంపిణీ చేయడం జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల పెన్నిధి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి రంగారెడ్డి జిల్లా ముద్దు బిడ్డా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డికి మీర్పేట్ కార్పొరేషన్ 58, 59, 60 డివిజన్ల తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు ఇంద్రావత్ రవి నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, సిద్దాల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, ముత్తంగి కరుణానిధి, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెంద్యాల నరసింహ,గాజుల మధు, రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు భీమ్ రాజ్, కీసర హరినాథ్ రెడ్డి, ఎల్ల మల్లేష్ ముదిరాజ్, కొండ్రు గౌరీ శంకర్, యాదగిరి యాదవ్, బెల్లంకొండ నాగరాజ్, నాగేష్, శ్యాంసుందర్, ఉపాధ్యక్షురాలు కుందనం లత, శాంతి కిరణ్ చారి, విజయ్, ఎస్టి మోర్చా అధ్యక్షులు శీను నాయక్, కిసాన్ మోర్చా అధ్యక్షులు గోలి శ్రీనివాస్ రెడ్డి, మనీష్ ముదిరాజ్, జెడి పవన్ వరుణ్, రాఘవేందర్ గౌడ్, అనిల్ కుమార్, జగన్ ముదిరాజ్, మల్లికార్జున్ రమేష్, ప్రదీప్, ప్రశాంత్, భాస్కర్, భాస్కర్ రెడ్డి, కోట్ల గోపాల్, చందు సంపట్ల, అనిల్ కుమార్ జైపాల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**చౌటుప్పల్,ఫిబ్రవరి 26, క్రైమ్ మిర్రర్ :** మానవ శరీరంలో అత్యంత సున్నితమైన, విలువైన అవయవాలలో నేత్రం ఒకటని అలాంటి కంటి సంరక్షణ విషయంలో నిర్లక్ష్యం చేస్తే చూపుకే ప్రమాదమని చౌటుప్పల్ ట్రాఫిక్ సిఐ విజయమోహన్ అన్నారు. పురపాలిక కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల లయన్స్ క్లబ్ భవనంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సేవ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ సహకారంతో ఉచితంగా కంటి వైద్య పరీక్షలు, మధుమేహ, రక్తపోటు పరీక్షలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ సీఐ విజయ్ మోహన్ ముఖ్య పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభం చేశారు. కాంతులను, రంగులను అనుభూతి చెందడానికి ఉపయోగపడే అవయాలు కండ్లు అని, మనకున్న అనుభవాలన్నీ మన కంటి దృష్టి పైన ఆధారపడి ఉంటాయని అలాంటి కండ్లను నిర్లక్ష్యం చేయవద్దని,నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని ట్రాఫిక్ సిఐ విజయమోహన్ తెలిపారు.ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి కంటి నిపుణులు గుంటోజు సంధ్యారాణి పర్యవేక్షణలో కంటి పరీక్షలు జరిపారు.పుర ప్రజలకు మధుమేహ రక్త పోటు పరీక్షలు జరిపి పలు సూచనలు చేశారు.

అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యమని తెలిపారు.పోషక విలువలతో కూడినఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ప్రతినిత్యం ఆరోగ్యం పైనదృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు తిరందాసు జగన్నాథం,కార్యదర్శి అతహర్ పాష, సభ్యులు కాసుల వెంకటేశం,కటికం ప్రశాంత్, కొసనం రామిరెడ్డి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# గుర్తుతెలియని వ్యక్తి మృతి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపల్ పరిధిలోని ఎన్హెచ్65 హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే దారిలో 7 హోటల్ దగ్గరలో 50 నుంచి 60 సంవత్సరాల మధ్య వయసు పురుషుడు గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడం వల్ల చనిపోయాడు మృతుని గుర్తులు నలుపు రంగు స్వెటర్ బ్రౌన్ కలర్ పాయింట్ ధరించి ఉన్నాడు మృతునికి సంబంధించిన వివరాలు తెలిసిన వ్యక్తులు మృతదేహాన్ని నలగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం తెలుపగలరు 8712670187, 87126701488కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరని చిట్యాల ఎస్సై మామిడి రవి తెలిపారు

# అన్నిదానాల్లో అన్నదానం గొప్పది.

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** అన్నిదానాల్లో అన్నదానం గొప్పదని పట్లోళ్ల దేవేందర్ రెడ్డి,సత్యనారాయణ గౌడ్,కొకుంట్ల కృష్ణారెడ్డిలు అన్నారు.శ్రీ ఎల్లకొండ పార్వతి పరమేశ్వరుల జాతర మహోత్సవంలో భాగంగా బుధవారం నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాని పట్లోళ్ల దేవేందర్ రెడ్డి,సత్యనారాయణ గౌడ్,కొకుంట్ల కృష్ణారెడ్డిలు భక్తులకు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది..అన్నం పరబ్రహ్మ స్వరూపమని చెప్పారు.హిందూ పురాణాల ప్రకారం,దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారని అన్నారు.ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చని,ఇలా ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని తెలియజేశారు.


## పదవి ఒక్కరిదీ పెత్తనం మరొకరిది! పెదవేడు గ్రామపంచాయతీలో ఆసక్తికర పరిస్థితి




**క్రైమ్ మిర్రర్ షాబాద్:** షాబాద్ మండలంలోని పెదవేడు గ్రామంలో గ్రామపంచాయతీ వ్యవహారాలు చర్చనీయాంశంగా మారాయి. అధికారికంగా గ్రామ సర్పంచ్‌గా రాజసులోచన బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ, గ్రామస్తుల వాదన ప్రకారం అసలు వ్యవహారాలన్నీ ఆమె కుమారుడు దేవేందర్ రెడ్డి చూసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామంలో ఏ సమస్య వచ్చినా, పంచాయతీ కార్యాలయానికి వెళ్లే ప్రజలకు "దేవేందర్ రెడ్డినే సంప్రదించాలి" అనే పరిస్థితి నెలకొన్నట్లు స్థానికులు చెబుతున్నారు. గ్రామాభివృద్ధి పనులు, పథకాల అమలు, అధికారులతో మాట్లాడటం వంటి అన్ని వ్యవహారాలు ఆయనే నడిపిస్తున్నారని అంటున్నారు. సర్పంచ్ రాజసులోచన మాత్రం అధికారిక సంతకాలకే పరిమితమయ్యారని, నిర్ణయాధికారాలు మాత్రం కుమారుడి చేతుల్లోనే ఉన్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ పరిణామంపై గ్రామస్తులలో అసంతృప్తి వ్యక్తమవుతుండగా, స్థానిక అధికారులు దీనిపై స్పందించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రా యపడు తున్నారు. గ్రామపంచాయతీ పరిపాలనలో పారదర్శకత, చట్టబద్ధత ఉండాలనే అభిప్రాయంతో గ్రామస్తులు ఈ అంశంపై స్పష్టత కోరుతున్నారు.

# కుక్కల ప్రాణాలకు ఉన్న విలువ.. పసిపాపకు లేదా..?

## దేవుడి గుడిలో దారుణం.. రజక తల్లి గర్భశోకానికి బదులేది..?



**నిర్మల్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 26 (క్రైమ్ మిర్రర్):** అసలు రజకులు అంటే ఎవరు..? సమాజంలో పేరుకుపోయిన మురికిని, మనుషుల దేహాలపై ఉన్న మాలిన్యాన్ని మాత్రమే కాదు, వారి మనసుల్లో గూడుకట్టుకున్న అహంకారాన్ని సైతం తమ స్వేదంతో ఉతికి ఆరేసే అలుపెరగని శ్రమజీవులు రజకులు. నిత్యం నీళ్లలో నాని, ఇతరుల మురికిని శుభ్రం చేస్తూ తమ బతుకులను స్వచ్ఛంగా ఉంచుకునే ఆ వర్గాన్ని, ఉరుకులు పరుగుల ఈ ఆధునిక సమాజంలో, ఎంతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో కూడా.. ఇంకా అంటరానివారిగానే చూస్తున్న దౌర్భాగ్య స్థితి మనది. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన జాతర ఘటన యావత్ తెలంగాణ రాష్ట్రాన్నే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలను నివ్వెరపోయేలా చేసింది. దైవ దర్శనానికి వెళ్లిన ఒక నిరుపేద రజక కుటుంబాన్ని అమానుషంగా, దారుణంగా కొట్టడం, ఆ దాడిలో ఏ పాపం ఎరుగని ఒక పసికందు ప్రాణాలు కోల్పోవడం సభ్యసమాజం తలదించుకునేలా చేసింది. గుడిలోకి వెళ్లాలంటే పట్టు వస్త్రాలు ధరించాల్సిన పనిలేదు, పాపపు ఆలోచనలు లేని స్వచ్ఛమైన హృదయంతో వెళితే చాలు అనే కనీస మానవత్వాన్ని ఈ మనుషులు ఎందుకు మర్చిపోతున్నారు..? దేవుడి సన్నిధిలో అందరూ సమానమే అని ప్రవచించే పెద్దలు, ఆచరణలో మాత్రం ఈ కుల వివక్షను ఎందుకు కొనసాగిస్తున్నారు..? పాపాన్ని మూటగట్టుకుని వచ్చిన దుస్తులను పక్కనే ఉన్న చెరువులో ఉతికి మురికిని పోగొట్టేది రజకులే కదా..! ఎన్ని పాపాలు చేసి దేవుడి చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఆ దేవుడు కరుణిస్తాడా..? ఏ ప్రభుత్వాలైనా రజకులను మనుషుల్లా చూశాయా..? కేవలం కులవృత్తి చేసే యంత్రాలుగా, అంటరాని వారిగానే చూస్తున్నాయి తప్ప.. వారికి కూడా ఒక మనసు ఉంటుందని, వారూ మనుషులేనని ఏ ప్రభుత్వమూ గుర్తించడం లేదు. కుమ్మెర జాతరలో ఆ తల్లి పడిన గర్భశోకం వర్ణనాతీతం. ఆ దృశ్యాన్ని తలుచుకుంటేనే గుండె తరుక్కుపోతుంది. రెండు చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన కన్నబిడ్డ మృతదేహాన్ని పట్టుకుని ఆ తల్లి రోదించిన తీరు ప్రతి ఒక్కరి గుండెను పిండేసింది. పహల్గాం ఉగ్రదాడిలో భర్త శవం పక్కన కూర్చున్న భార్య ఎంతటి ఉప్పెన లాంటి విప్లవాన్ని, దేశభక్తిని రగిలించిందో మనం చూశాం. జాతరలో కన్నబిడ్డ కళ్ళ ముందే, తన చేతుల్లోనే నిర్జీవంగా పడి ఉంటే ఆ తల్లి చేసిన ఆక్రందన, ఆమె అడుగుతున్న న్యాయానికి ఎవరు సమాధానం చెప్పాలి..? ఏడుస్తున్న ఆ తల్లి కన్నీళ్లను తుడిచే చేతులు ఈ సమాజంలో ఎన్ని ఉన్నా ఆ గర్భశోకాన్ని తీర్చగలవా..? సభ్య సమాజం ఈ ఘోరాన్ని ఏమని అర్థం చేసుకోవాలి..? అసలు దేవుడికి అలంకరించే పట్టు వస్త్రాల నుండి, నాయకులు వేసుకునే బట్టల వరకు అన్నీ వీరు ఉతికినవే. తెల్లటి ఖద్దరు బట్టలు వేసుకుని, తెలుపు రంగు దుస్తులతో కుర్చీలపై దర్జాగా కూర్చుని హుకుం జారీ చేసే నాయకులు.. అసలు ఆ రజకులు తమ కులవృత్తి చేయకపోతే, ఆ తెల్ల బట్టల వెనుక ఉన్న అసలు రంగు బయటపడితే వారు ఎలా ఉండేవారో, సమాజంలో ఎలా తిరిగేవారో ఒక్కసారి ఊహించుకుంటే అర్థమవుతుంది. వారి శ్రమను వాడుకునే సమాజం, వారి ప్రాణాలకు మాత్రం విలువ ఇవ్వకపోవడం ఎంతటి దారుణం..!?


పసిపాప మృతికి న్యాయం జరగాలని, దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ఈ నెల 25న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. కలెక్టరేట్ల ముందు, పోలీస్ స్టేషన్ల ముందు ధర్నాలు చేశారు. అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. బడుగు, బలహీన వర్గాలన్నీ ఒక్కతాటిపైకి వచ్చి ఆ రజక తల్లికి అండగా నిలబడ్డాయి. ఇంత జరుగుతున్నా, యావత్ రాష్ట్రం అట్టుడుకుతున్నా.. పోలీసుల తీరు మాత్రం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. "తోపులాట జరిగిన ప్రాంతంలో తల్లి, పిల్ల ఉన్నారో లేదో పరిశీలిస్తున్నాం" అంటూ పోలీసులు బాధ్యతారహితంగా ఇచ్చిన స్టేట్‌మెంట్ వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి..? కళ్లెదుట జరిగిన ఘోరాన్ని కప్పిపుచ్చే ప్రయత్నమా..? లేక అగ్రవర్ణ అహంకారంతో కూడిన నిందితులను రక్షించే కుట్రనా..? ఈ స్టేట్‌మెంట్ ఆ బాధిత కుటుంబాన్ని మరింత క్రుంగదీయడమే తప్ప, న్యాయం జరిగేలా కనిపించడం లేదన్న అనుమానాలు పత్రికల్లో, ప్రజల్లో బలంగా వ్యక్తమవుతున్నాయి. సాక్ష్యాలను తారుమారు చేసి, ఈ దారుణాన్ని సాధారణ ప్రమాదంగా చిత్రికరించే కుట్ర జరుగుతోందన్న భయం సామాన్యుల్లో నెలకొంది. ఇప్పుడు సోషల్ మీడియాలో, బయటి ప్రపంచంలో, రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యంత తీవ్రంగా చర్చిస్తున్న అంశం ఒకటి ఉంది. మొన్నటికి మొన్న వీధి కుక్కలను చంపారని ఏకంగా ఐదుగురు సర్పంచులను అమాంతం సస్పెండ్ చేసిన అధికారులు, ప్రభుత్వం.. ఈరోజు ఒక పసిపాపను అత్యంత దారుణంగా కొట్టి చంపిన వారిని ఏం చేయాలి..? కుక్కల ప్రాణాల మీద చూపించిన ప్రేమ, జాలి, కరుణ.. ఒక మనిషి ప్రాణం పోతే, అందులోనూ ఏ పాపం ఎరుగని పసికందు ప్రాణం పోతే ఎందుకు రావడం లేదు..? కుక్కలను చంపిన వ్యవహారంలో గొంతు చించుకున్న మేధావులు, జంతు ప్రేమికులు, పెద్దలు ఈరోజు ఎందుకు మౌనంగా ఉన్నారు..

# చింతపల్లి శివారులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం.

**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):** చింతపల్లి గ్రామ శివారులోని చిన్న చెరువులో గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో, ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు, ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం వయస్సు సుమారు 45 నుండి 50 సంవత్సరాలుగా, ముఖం గుర్తుపట్టలేని విధంగా ఉందని, గుబురు గడ్డం కలిగి ఉన్నాడని, సుమారు 5 అడుగుల ఎత్తు ఉంటాడని, ఎరుపు, నీలం రంగు గీతల డిజైన్ కలిగిన ఫుల్ హ్యాండ్ షర్ట్, బ్రౌన్ రంగు ఫుల్ డ్రాయర్ ధరించి ఉన్నాడని, కుడి చేతికి రాగి కడియం, మెడలో తాయత్తు ధరించి ఉన్నాడని, ఈ ఆనవాళ్లు కలిగిన వ్యక్తి గురించి ఎవరికైనా సమాచారం తెలిసినా, బంధువులు ఎవరైనా ఉంటే వెంటనే చింతపల్లి పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ రాంమూర్తి కోరారు. 8712670230, 8712675858 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న దైద రవీందర్

**నకిరేకల్ క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రందానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు,యాట మధుసూదన్ రెడ్డి కుమార్తె వివాహ మహోత్సవ సందర్భంగా నల్లగొండ జి యం గార్డెన్స్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి






# విద్యార్థుల్లో సంస్కారాన్ని నింపుతున్న శిశు మందిరాలు : సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** బడంగ్పేట్ సర్కిల్ పరిధిలోని బడంగ్‌పేటలో నిర్మించిన శ్రీ సరస్వతీ శిశుమందిర్ నూతన భవనాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తు పునాదులు బాల్య దశలోనే పడతాయని, ఇలాంటి శిశు మందిరాల ద్వారా విద్యతో పాటు ఆధ్యాత్మిక విలువలు కూడా పెంపొందుతాయని, దాంతో పిల్లల ప్రవర్తనలో క్రమశిక్షణ, నైతికత, సామాజిక బాధ్యత వంటి లక్షణాలు అలవడతాయని తెలిపారు. విద్యా రంగంలో ఇలాంటి సంస్థలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ సర్కిల్‌కు సంబంధించిన స్థానిక నాయకులు, నిర్వాహకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ జిల్లాలోని కుమ్మెర జాతరలో రజకులపై జరిగిన దాడిని ఖండిద్దాం..!

**సశీస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 26(క్రైమ్ మిర్రర్):** స్వతంత్ర భారతంలో అగ్రకులాల అహంకారానికి అవమానాల పాలైన ఘటనలు నేటికీ దేశంలో ఎక్కడో ఒకచోట జరుగుతునే ఉన్నాయి.ప్రస్తుతం నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజకుల కులంలో పుట్టిన పసిబిడ్డను ఎడమకాలితో తన్ని చంపిన సంఘటన మానవత్వం ఉన్న ప్రతి వ్యక్తిని కలవర పెట్టింది.ఏడు ఎనిమిది దశాబ్దాల స్వతంత్ర దేశంలో రజకులు హిందువులుగా కాకుండాపోయారా, తరతరాలుగా దొరల ఘడీలలో మగ్గి వాని మురికి కంపు బట్టలు ఉతికి వాని చలి బువ్వతో జీవితం సాలించినం.వాని మైల బట్టలను మల్లెలుగా మార్చడానికి మట్టిలో నుండి సౌడును తీసి సాఖిరేవు కాడనే సగం జీవితం సాలించినం.దొరల బట్టల మూటల బరువు దొరే ఎరుగడు మేము ఎరిగినంతగా.చాకలి కులమంటే దొరలకు ఇంటి ఆడబిడ్డ అనుకున్నం ఎడమ కాలితో ఎక్కిరిస్తరని ఎన్నడు ఎరుగలే ? శ్రమను నమ్మి ఎట్టి చేసేటోలం,ఎర్రటి ఎండలో బట్టలు ఉతికేటోలం భక్తి శ్రద్ధలతో భగవంతుని దగ్గరకు పోతే దొరల ఎడమకాల్లకు మా పసిపిల్లల ప్రాణాలు పోతున్నయి.పుడితే హిందువుగా పుట్టాలి అని నినాదాలు ఇచ్చేవారు తరతరాలుగా శ్రమను నమ్మిన రజకులు యే మతవారో చెప్పాలి,మా రజకులు గుడిలోకి ఎందుకు వెళ్ళకుడదో చెప్పాలి.తోటి మనుషులను మనుషులుగా గుర్తించని సమాజం మత సమాజమా లేక స్వతంత్ర భారత సమాజమా.శ్రమను నమ్మినం స్వతంత్ర భారతంలో ఉన్నం ఆకలిని చంపుకొని ఆత్మగౌరవంతో బ్రతికితే అంటరాని వాళ్లమైయ్యాము శ్రమను దోచినోడు ఆత్మగౌరవంతో తలెత్తుకుని జీవిస్తున్నారు ఇది నేటి స్వతంత్ర భారతదేశం.మనిషిని మనిషిగా చూసే నూతన సమాజంకోసం మేము బండలకు కొట్టి ఉతక వలసింది మురికి బట్టలను కాదు అగ్రకుల భావజాల అహంకారాన్ని అని సగటు చైతన్య వంతమైన రజకుడు తెలుసుకోవాలి.ఈ దేశవాసులారా మనిషిని మనిషిగా చూసే ఒక చైతన్య వంతమైన ప్రపంచం కోసం, ప్రజలందరూ జీవించే హక్కులు కలిగే ఉండే భారత సమాజం ఉండాలని కోరుకుందాం.రాజరికపు వ్యవస్థ నుండి పుట్టిన భూస్వామ్య భావజాలానికి గోరి కడదాం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నాగర్‌కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో జరిగిన సంఘటనపై స్పందించి దోషులను చట్టప్రకారం శిక్షించాలి.పెట్టుబడికి "ప్రేమ"లుండవు, మానవత్వం లేని మనుషులకు "ప్రేమానురాగాలు" ఉండవు మొత్తంగా మానవ విలువలు రూపాయల్లోకి మార్చివేయబడిన ఆధునిక సమాజం ఇది.